క్లుప్తంగా

ఏప్రిల్ 25 నుంచి ఓపెన్ 'పది' పరీక్షలు

గరిడేపల్లి : ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఏప్రిల్ 25వ తేదీ నుంచి మే 4వ తేదీ వరకు హుజూర్‌నగర్‌లో జరుగుతాయని గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సత్యనారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

దుస్తులు అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని అమరవరం గ్రామానికి చెందిన యాదవ కులస్తులకు అదే గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకుడు గుజ్జుల అంజిరెడ్డి రూ.15 వేల విలువ గల సంప్రదాయ దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగరాజు, ప్రభాకర్, రమేష్, నరేష్, వెంకన్న, వీరలింగం తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు

పాలకవీడు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం కస్తూరి ఫౌండేషన్ సభ్యులు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుడు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు పారితోషికం అందజేస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.ఉపేందర్, వై.రామాంజన్, కె.వెంకటేశ్వర్లు, ఎస్.స్వప్న, కె.సైదులు, కె.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం దొండపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు చింతలపాలెంకు చెందిన షేక్ జియాలుద్దీన్ శుక్రవారం పరీక్షా ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

కోదాడఅర్బన్ : కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ ముగిసింది. అధ్యక్ష పదవికి ఇద్దరు, ఉపాధ్యక్షుడి పదవికి ఇద్దరు పోటీలో ఉన్నారు. నామినేషన్లు వేసిన పలువురు విత్ డ్రా చేసుకోవడంతో బరిలో ఉన్న వారికి ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారి, గ్రంథా లయ కార్యదర్శి, క్రీడల కార్యదర్శి, మహిళా రిప్రజెంటీవ్ పదవులు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి మంత్రిప్రగఢ రాజారామ్ తెలిపారు. మూడు ఎగ్జిగ్యూటీవ్ పదవులు కూ డా ఏకగ్రీవం అయినట్లు తెలిపారు. ఈ నెల 28న ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఫ లితాలు వెల్లడించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వృద్ధులతో ప్రేమగా మెలగాలి



అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం మునగాలకు చెందిన సీనియర్ జర్నలిస్టు గాయం సత్యనారాయణరెడ్డి తల్లిదండ్రులు గాయం వెంకటరెడ్డి- కమలమ్మల జ్ఞాపకార్థం మనుమరాలు మల్లు అజిత -ఏసిరెడ్డి దంపతులు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దాతలు మల్లు అజిత- ఏసిరెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వృద్ధుల పట్ల ప్రేమ, ఆప్యాయత అనురాగాలతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషిచేయాలి

నేరేడుచర్ల : స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్‌సింగ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో నిర్వహించిన భగత్‌సింగ్ 92 వర్ధంతిలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయనాయుడు, వెంకటేశ్వర్లు, రావుల సత్యం, పున్నయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణ, కృష్ణ, సురేష్‌నాయుడు తదితరులున్నారు.

పరీక్షలపై భయం వీడాలి



మాట్లాడుతున్న రాజశేఖర్

కోదాడఅర్బన్ : విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడి ప్రణాళికతో సిద్ధమైతే విజయం సులభమవుతుందని విజయీభవ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు చారుగండ్ల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సీసీరెడ్డి కాన్వెంట్‌లో పది విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రిటైర్డు ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఇవిరెడ్డి విద్యా సంస్థల చైర్మన్ ఎస్ఎస్‌రావు, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, శిల్ప, శిరీష, హబీ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో గ్రామాలు అభివృద్ధి



కోదాడరూరల్ : రెడ్లకుంట సర్పంచ్ లీలాకు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



హుజూర్‌నగర్‌రూరల్ : వేపలసింగారం సర్పంచ్‌కు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాశీనాథం కల్యాణ మండపంలో నియోజకవర్గంలోని ఉత్తమ గ్రామ పంచాయతీలకు పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ అవార్డులను అందజేసి మాట్లాడారు. దేశాభివృద్ధికి పల్లెలే పట్టుగొమ్మలని జాతిపిత మహాత్మాగాంధీ అన్నట్లుగా సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. గత పాలకులు గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నెలనెలా నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. డీపీఓ యాదయ్య, ఆర్డీఓ లక్కినేని కిషోర్‌కుమార్, ఎంపీపీలు చింత కవితారాధారెడ్డి, వెంకటేశ్వర్లు, యలక బిందు, జెడ్పీటీసీలు మందలపు కృష్ణకుమారిశేషు, కవిత, డీఎల్‌పీఓ శ్రీరాములు, మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే బీఆర్‌ఎస్ లక్ష్యం

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామాల అభివృద్ధే బీఆర్‌ఎస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారాలను శుక్రవారం మండల కేంద్రంలోని బంజారా భవన్‌లో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గంలో ఎంపికైన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులకు జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, ఆర్డీఓ వెంకారెడ్డితో కలిసి అందజేసి మాట్లాడారు. తెలంగాణలో గత పాలకులతో సాధ్యం కాని అభివృద్ధిని సీఎం కేసీఆర్ నేతృత్వంలో సర్పంచ్‌లు గ్రామాల ముఖచిత్రాలను మార్చివేశారని కొనియాడారు. అనంతరం జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులలో మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యవంతమైన గ్రామం, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీ, తాగునీరు సరిపోయే గ్రామం, పరిశుభ్రత, స్వయం సమృద్ధి మౌలిక వసతులు, సామాజికంగా సురక్షితమైన గ్రామం, గుడ్ గవర్నెన్స్, మహిళా స్నేహపూరిత గ్రామం ఇలా 9 అంశాలు ఉన్నాయన్నారు. యోజవర్గంలోని 140 గ్రామ పంచాయతీలలో ఒక్కో అంశానికి మూడు అవార్డుల చొప్పున 7 మండలాలకు కలిసి 189 దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాలు వచ్చాయన్నారు. అనంతరం ఉత్తమ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులను శాలువాలు, మెమొంటో, సర్టిఫికెట్‌తో సన్మానించారు. తదనంతరం 13 మందికి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారిణి శిరీష, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జ్యోతిపద్మ, మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

14 గ్రామ పంచాయతీల ఎంపిక

మునగాల : మునగాల మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో 14 గ్రామ పంచాయతీలు వివిధ విభాగాలలో జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికయ్యాయి. శుక్రవారం కోదాడలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఉత్తమ గ్రామపంచాయతీల సర్పంచ్‌లను సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. మండలంలోని ఆకుపాముల, బరాఖత్‌గూడెం, గణపవరం, కలకోవ, కోదండరామాపురం, కృష్ణానగర్, నారాయణగూడెం, నర్సింహాపురం, నేలమర్రి, రేపాల, విజయరాఘవపురం గ్రామాలు ఎంపికయ్యాయి. కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందు, ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రేబల్లె జీపీకి ఉత్తమ అవార్డు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం రేబల్లె గ్రామపంచాయతీకి జాతీయ ఉత్తమ అవార్డు లభించింది. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఎమ్మెల్యే సైదిరెడ్డి చేతుల మీదుగా అవార్డును సర్పంచ్ నర్సింహమూర్తి అందుకున్నారు. దీంతో పలువురు ఆయనను అభినందించారు.



మునగాల : నేలమర్రి ఉప సర్పంచ్ క్రిష్ణయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



హుజూర్‌నగర్ : అవార్డు అందుకుంటున్న సర్పంచ్ నర్సింహమూర్తి



మునగాల : గణపవరం సర్పంచ్ విజయలక్ష్మిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ఈనెల 31వ తేదీన జరగనున్న బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని, నూతన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక పట్టణ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకరోత్సవానికి మంత్రులు జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే సైదిరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, నాయకులు చిత్తలూరి సైదులు, కొణతం సత్యనారాయణరెడ్డి, యామిని వీరయ్య, మల్లయ్య, రమేష్‌బాబు, రాములు, సుందరయ్య, కళావతి, వెంకట్‌రెడ్డి, ఖైరూన్, రమాదేవి, రాజేష్, ఇంతియాక్ తదితరులున్నారు.



నేరేడుచర్ల : మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి

26న వల్లాపురంలో..

నడిగూడెం : ఈ నెల 26న వల్లాపురంలో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పలువురు కోరారు. శుక్రవారం నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో బడేటి చంద్రయ్య, కాసాని పుల్లయ్య, గడ్డం మల్లేష్, బాణాల నాగరాజు, కాసాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం

నడిగూడెం : కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, వేపూరి సుధీర్, ఎంపీటీసీ శ్రీను, నర్సిరెడ్డి, వెంకన్న, లింగరాజు, వెంకటరెడ్డి, ప్రతాపరెడ్డి, పాల్గొన్నారు.

ఎస్సీ హోదా కల్పించడం హర్షణీయం

హుజూర్‌నగర్ : ఏపీలోని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షణీయమని స్థానిక దళిత క్రైస్తవ సమితి నాయకుడు ఉదయ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఘనంగా ప్రపంచ కబడ్డీ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నర్సింహారావు

కోదాడఅర్బన్ : పట్టణంలోని కేఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కోదాడ గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ కబడ్డీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నర్సింహారావు కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక గ్రామీణ క్రీడా కబడ్డీ నేడు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొంది ప్రా కబడ్డీ స్థాయిలో ముందుకెళ్లడం నిజంగా గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో ఒలంపిక్స్‌లో కూడా మన కబడ్డీ క్రీడను చూడవచ్చన్నారు. కార్యక్రమంలో గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు వినయ్, సైదులు, ప్రేమ్‌చంద్, రమేష్, నవీన్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.15 వేలు అందజేత

గరిడేపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు వెంకట్రాంపురం గ్రామ సర్పంచ్ గాలి రామకృష్ణ తండ్రి గాలి శ్రీను జ్ఞాపకార్థం శుక్రవారం రూ.15 వేలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాలి రామకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ కానుగు నగేష్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా అవార్డు



పురస్కారం అందుకుంటున్న నిమ్మల వెంకటేశ్వర్లు

నడిగూడెం : క్షయ వ్యాధి నిర్మూలనకు కృషిచేసిన నడిగూడెం యూనిట్ పర్యవేక్షకుడు నిమ్మల వెంకటేశ్వర్లుకు శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ పురస్కారం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కోటచలం, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, వైద్యాధికారులు రజింత్‌రెడ్డి, రవీందర్, శ్రీశైలం, పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

గరిడేపల్లి : చిరుధాన్యాలు తింటే రోగనిరోధకశక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ నాగరాణి అన్నారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీరనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు మల్లమ్మ, సైదమ్మ, నారాయణమ్మ, ఆశ వర్కర్లు రాంబాయి, సుధా, ఈశ్వరమ్మ తదితరులున్నారు.



గరిడేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ అధికారులు, తదితరులు

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

చిలుకూరు : బాలింతలు, గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉపేంద్ర సూచించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని బేతవోలు, ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం గ్రామాల్లో పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం



శ్రీ కోదండరామస్వామి ఆలయంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని జీర్ణోద్ధరణలో ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

పాలకవీడు : మండలంలోని బొత్తలపాలెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి శ్రీనయ్య, ఉపాధ్యాయులు శ్రీరామ్, నాగార్జున, పూల్‌సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



నడిగూడెం : శ్రీషిర్డీ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

నడిగూడెం : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తెల్లబెల్లి శ్రీ షిర్డీ సాయి మందిరంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు నారాయణరావు, నాయకులు లాల్ మహ్మద్, శ్రీనివాస్, బాబూరావు, సత్యనారాయణ, బాలకోటేశ్వరరావు, భాగ్యలక్ష్మి, ఉమారాణి, రమాదేవి పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యవర్గం ఎన్నిక



అధ్యక్ష, కార్యదర్శులు నవీన్, నాగయ్య

గరిడేపల్లి : మండల కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా మహాసభలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా మహాసభలో ఆరు తీర్మానాలపై చర్చించి ప్రకటించారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా కామళ్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా గంట నాగయ్య, ఉపాధ్యక్షుడిగా కారింగుల వెంకన్న, కునుకుంట్ల సైదులు, కామళ్ల శ్రీను, సహాయ కార్యదర్శులుగా నర్సింహారావు, దేశోజు మధు, వీరేండి శివ, కోశాధికారిగా నర్సమ్మతో పాటు ఎస్‌కే మీరా, పచ్చిపాల లింగయ్య, నాగేళ్ల రాంనర్సయ్య, అమృత, మూరగుండ్ల మధు, కుమార్, దుర్గాప్రసాద్, తుర్క శ్రీను, మంగమ్మ, గోపాల్‌ను ఎన్నుకున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్ తెలిపారు.

ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం



మఠంపల్లి : శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రమాణం చేస్తున్న ధర్మకర్తల మండలి సభ్యులు



హుజూర్‌నగర్ : నూతన మండలితో ప్రమాణస్వీకారం చేయిస్తున్న అధికారులు

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో గల శ్రీవేణుగోపాలస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా మద్ది హుస్సేన్‌రెడ్డి, శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా నరాల శెట్టి గోవిందరావు శుక్రవారం ఆయా ఆలయాల ఆవరణలో ప్రమాణస్వీకారం చేశారు. మిర్యాలగూడ ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ రమేష్ వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. వేణుగోపాలస్వామి కమిటీ సభ్యులుగా రమాదేవి, పి.వీరయ్య, ఐ.వీరయ్య, గురువయ్య, ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా అర్చకులు నరగిరినాధుని రామకృష్ణమాచార్యులు, రామలింగేశ్వరస్వామి కమిటీ సభ్యులుగా రవి, మల్లీశ్వరి, నరసింహారెడ్డి, సంధ్య, ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా తూములూరి నాగరాజు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణ్‌రావు మాట్లాడారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఉత్తర్వులతో ధర్మకర్తల మండలిని నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణినరేష్, ఎంపీటీసీ సైదాకుమారి కాశయ్య, మాజీ ఎంపీపీ కె.లక్ష్మీవెంకటనారాయణ, వీరంరెడ్డి వెంకటరెడ్డి, దాసా నాగేశ్వరరావు, ఇరిగెల సీతారామిరెడ్డి, కొండా నాగేశ్వరరావు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నీలకంఠేశ్వరస్వామి ఆలయ మండలి..

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలం చింత్రియాలలోని నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా మూలగుండ్ల బస్విరెడ్డి, ధర్మకర్తలుగా సీహెచ్.రామయ్య, ఎస్.శ్రీను, ఎం.వెంకటేశ్వరరెడ్డి, బి.లచ్చిరెడ్డి, టి.పాపిరెడ్డి, వై.రుక్మిణమ్మ, ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా కె.లింగేశ్వరావుల చేత అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, పూజారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జనచైతన్య యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ



హుజూర్‌నగర్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, తదితరులు



పాలకవీడు : మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి అనంతప్రకాష్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో శనివారం జరిగే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. గురువారం పట్టణంలో నిర్వహించిన రైస్ మిల్లుల దినసరి కూలీల సమావేశంలో యాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. యాత్రకు సీపీఎం రాష్ట్ర నాయకులు హాజరవుతారని సాయంత్రం బహిరంగ సభ ఉంటుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పర్వతాలు, తిరపతయ్య. శ్రీను, రాధ, వెంకటమ్మ, గోపమ్మ, పద్మ, ఆదెమ్మ, భువమ్మ, ఎల్లమ్మ, చంద్రమ్మ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నేరేడుచర్ల : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో జన చైతన్య యాత్ర కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 26న నేరేడుచర్లకు జన చైతన్య యాత్ర బృందం వస్తున్నందున కార్మికులందరు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కె.నగేష్, నాయకులు తిరుపతయ్య, రామ్మూర్తి, సైదులు, శ్రీను, శ్రీనివాస్‌రావు, రవీందర్, సత్తార్, అజ్గర్, నాగరాజు తదితరులున్నారు.

జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలి

పాలకవీడు : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఈ నెల 26న సీపీఎం ఆధ్వర్యంలో జరగబోయే జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కె.అనంతప్రకాష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు వడ్డె సైదయ్య, పగడాల మట్టేష్, మల్లారెడ్డి, ఏసురత్నం, సైదులు, వీరభద్రం, వెంకటేశ్వర్లు, హతీరాం తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : హుజూర్‌నగర్‌లో ఈ నెల 25న నిర్వహించబోయే జనచైతన్య యాత్రలో కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా కోరారు. శుక్రవారం మఠంపల్లిలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసేవరకు పోరాడుతామన్నారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు ఇంటి రవి, మైసయ్య, నాగయ్య, రహీం, అంజయ్య, తిరుపయ్య, వరమ్మ, నాగరాజు, శ్రీను, రాము, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



హుజూర్‌నగర్‌రూరల్ : లక్కవరంలో కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ

హుజూర్‌నగర్‌రూరల్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని లక్కవరంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ గుండెపంగు సౌజన్యనరేష్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ మౌలానా, ఎంపీటీసీ రణపంగు కాశమ్మ, కార్యదర్శి నరాల కపిల్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామపెద్దలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

మోతె : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సైదులు, సర్పంచ్ కోటేష్, కోట మధుసుదన్‌రెడ్డి, మామిడి శ్రీను, కాకి సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మాలధారణ మహోత్సవం

మఠంపల్లి : ప్రసిద్ధిగాంచిన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం భక్తులు నృసింహస్వామి మాలధారణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అనువంశిక చైర్మన్ చెన్నూరు విజయ్‌కుమార్, ఈఓ నవీన్ మాట్లాడుతూ 40 రోజులపాటు దీక్ష పూర్తిచేసుకున్న భక్తులు శ్రీస్వామివారి కల్యాణం రోజున ఇరుముడులు ధరించి ఆలయానికి పాదయాత్రగా చేరుకుని మాలలు విసర్జన గావిస్తారన్నారు. కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

సీఎం ప్రకటనపై హర్షం

కోదాడరూరల్ : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కౌలు రైతులకు భరోసా కార్డులు ఇచ్చి బ్యాంకుల నుంచి పంట రుణాలు, బీమా ఇచ్చే విధంగా చూడాలని కోరారు.